విజయదశమి శుభాకాంక్షలు

వైభవంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు

కాజీపేట: కాజీపేట భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో శుక్రవారం చండీ హోమం పూర్ణాహుతితో నవరాత్రోత్సవ పూజలు నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపకుడు ఐనవోలు ప్రవీణ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో శివ – శక్తి యూత్ అసోసియేషన్ సభ్యులు దుర్గామాతను మహిషాసుర మర్దినిగా అలంకరించారు. వివిధ రూపాల్లో అమ్మవారిని అలంకరించి నిత్యపూజలు చేసిన భక్తులు.. పూర్ణాహుతి కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. పూజా కార్యక్రమాల్లో శివశక్తి యూత్ అసోసియేషన్ సభ్యులు మిట్టపల్లి రవీందర్, నాగవెల్లి శ్రీధర్, బెదరకోట రంజిత్‌కుమార్, గణేష్‌సింగ్, హరి, లక్ష్మణ్ కోల్హారియా, భరత్, అశోక్, రఘు, రాహుల్, సాంబమూర్తి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.


కాజీపేటలో పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు


మడికొండలో చండీ హోమం చేస్తున్న భక్తులు

మడికొండలో చండీ హోమం

మడికొండ: మడికొండ చౌరస్తాలో సుభాష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీమాత మండపం వద్ద శుక్రవారం ఉదయం చండీ హోమం నిర్వహించారు. అర్చకుడు రాగిచేడు అభిలాష్‌శర్మ మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు లడ్డు కుమార్, చెనమల్ల భాస్కర్, మద్దెల కుమార్, నార్లగిరి రవి, కొప్పుల నరేష్, తుపాకుల సాంబరాజు, భక్తులు పాల్గొన్నారు. కాగా, విజయదశమి సందర్భంగా శనివారం ఉదయం వాహనపూజ, సాయంత్రం శమ్మి పూజ నిర్వహించనున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు.

స్టేషన్ రోడ్డులో అన్నదానం

వరంగల్ చౌరస్తా: వరంగల్ స్టేషన్ రోడ్డులోని పోచమ్మ దేవాలయంలో శుక్రవారం మహా అన్నదానం చేశారు.

పైడిపల్లిలో లింగ భైరవి ఆకారంలో అమ్మవారు



వరంగల్: గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లి గ్రామంలో శ్రీజగన్మాత సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఈఏడాది వినూత్నంగా లింగ భైరవి అవతారంలో అమ్మవారిని అలంకరించి ప్రతిష్ఠించారు. భక్తులకు మహంకాళి అమ్మవారు శుక్రవారం నీలం రంగు అలంకరణతో దర్శనమిచ్చారు. పల్లకీ సేవ, అభిషేకం, దీపోత్సవాలను అర్చకులు నిర్వహించారు. ఎస్ఎస్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరంగల్‌లోని శ్రీదుర్గామాత ఉత్తమ మండపాలకు ప్రైజ్ మెమోంటోలు పంపిణీ చేయగా, పైడిపల్లిలోని శ్రీజగన్మత సేవా సమితి మండపానికి వచ్చిన మెమోంటోను అంతర్జాతీయ మెజీషియన్, ఎస్ఎస్ఎస్ ఫౌండేషన్ ఫౌండర్, డైరెక్టర్ నాగవెల్లి నరేందర్ చేతుల మీదుగా అందుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పొలిటికల్ సైన్స్‌లో రాజుకు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కేయూ పొలిటికల్ సైన్స్ విభాగం పరిశోధకుడు ఎం.రాజుకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఇండియా అండ్ చైనా యాస్ ఎమర్జింగ్ పవర్స్ : ది చేజింగ్ గ్లోబల్ ఆర్డర్ – ఏ కేస్ స్టడీ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ ప్రదానం చేశారు.

14న పద్మశాలి ప్రతిభా పురస్కారాలు


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మేయర్, పోపా ప్రతినిధులు

వరంగల్ చౌరస్తా: ఉమ్మడి వరంగల్ జిల్లాలో పద్మశాలి ప్రతిభ, పురస్కారాలను ఈనెల 14న కొత్తవాడ పద్మశాలి భవనంలో ప్రదానం చేయనున్నట్లు పోపా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుండు కామేశ్వర్, పాము శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి పురస్కారాల కరపత్రాలను పద్మశాలి సంఘం నాయకులు శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ కుల బాంధవులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పద్మశాలి పురస్కార కన్వీనర్ గోషికొండ సుధాకర్, పోపా ప్రతినిధులు మాటేటి అశోక్‌కుమార్, దిడ్డి అనిల్, మెరుగు సుభాష్, చెన్నూరు రమేష్, గుండేటి సతీష్, ధర్మపురి రాజగోవింద్, వంగరి వేణు, సుంకనపల్లి శ్రీనివాస్, గుండు రవి, తుమ్మ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రావణవధకు ఏర్పాట్లు పూర్తి

మడికొండ: మడికొండలోని మెట్టుగుట్ట అయోధ్యపురం రోడ్డులోని రామలీల మైదానంలో రావణవధ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రావణవధ కమిటీ అధ్యక్షుడు కొప్పుల నవీన్‌యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా రావణవధ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు గుర్తుచేశారు. ఈసారి కూడా కమిటీ సభ్యుల సహకారంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు చంటి, అప్పి, నవీన్, వినయ్, సామ్యేల్, తదితరులు పాల్గొన్నారు.

కిందపడి వృద్ధుడి మృతి

వరంగల్: గిర్మాజీపేటకు చెందిన మహ్మద్ జిలానీ (60) ఈనెల 8వ తేదీన ప్రమాదవశాత్తు మంచం మీద నుంచి కిందపడ్డాడు. దాంతో అతని తలకు తీవ్ర గాయమై రక్తం కారడంతో వెంటనే ఎంజీఎం ఆస్పత్రిలో తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం ఉదయం మృతి చెందాడు. మృతుడి కుమారుడు యాకూబ్‌పాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇంతేజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ షుకూర్ ఒక ప్రకటనలో తెలిపారు.